# విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించడం సులభం

బంజారాహిల్స్, ఆగస్టు 1 ప్రభాతవార్త

విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని మెడికో అబ్రాడ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.రఘురామ్ తెలిపారు. శనివారం జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలో ఉన్న మెడికో అబ్రాడ్ కార్యాలయ ఆవరణలో చైనా, ఉక్రెయిన్ దేశాల్లో మెడికల్ విద్యపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగాపాల్గొన్న రఘురామ్ మాట్లాడుతూఇప్పుడు అబ్రాడ్‌లో మెడికల్ విద్య ఎంతో తేలిగ్గా జరుగుతున్నదని అక్కడ చదువుకొని వచ్చినవారు మనదేశంలో ఉన్నతస్థానాల్లో ఉన్నారన్నారు. ఎంసిఐ గుర్తింపు కూడా లభిం చిందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సత్యనారాయణ అనే వ్యక్తిమాట్లాడుతూ తన ఇద్దరు కూతుళ్ళు చైనాలోని మెడికల్ కాలేజిలో వైద్యవిద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. అక్కడి నుంచి చదువుముగించుకొని వచ్చిన విద్యార్థులు ఎంసిఐలో గుర్తింపు పొందడం కష్టమేమీ కాదని చెప్పారు. కొత్తగా వెళ్లేబ్యాచ్‌లలో మనోధైర్యాన్ని నింపడ మేకాకుండా అక్కడవైద్య విద్యను అభ్య సించడంవల్ల ఒనగూరే ప్రయోజనాలు వివరించారు. కార్యకమంలో మెడికో అబ్రాడ్ డైరెక్టర్ టి.పి.సి.రాజు,జనరల్ మేనేజర్ యతిరాజులు,సంఘసేవకులు వి.జె.నారగోని, సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.